


హైదరాబాద్ వార్త

# నయాసాల్..చలో టూర్..!

-నూతన సంవత్సర వేడుకలు బ్యాంకాక్, సింగపూర్, మలేషియా, దుబాయ్‌లకు డిమాండ్

-గోవా, కశ్మీర్‌లకు కూడా వెళ్తున్న నగరవాసులు

-వారం రోజులుగా 20 శాతానికి పైగా పెరిగిన ప్రయాణాలు

-భారీగా పెరిగిన విమాన చార్జీలు




**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** నగరవాసికి నయాసాల్ జోష్ వచ్చేసింది. ఏటా డిసెంబర్ చివరి వారంలో ఏదో ఒక నచ్చిన ప్రదేశానికి వెళ్లి కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికే సిటీజనులు ఈ ఏడాది వేడుకలకు సైతం చలో టూర్ అంటూ చెక్కేస్తేన్నారు. క్రిస్మస్ సెలవులు కూడా కావడంతో వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఫ్లైట్ ఎక్కేస్తున్నారు. మరోవైపు నూతన సంవత్సర వేడుకలను విదేశాల్లో జరుపుకొనేందుకే ఎక్కువ శాతం మొగ్గు చూపుతున్నారు. ఈసారి గోవాతో పాటు కాశ్మీర్ సైతం ఎంపిక చేసుకుంటున్నారు. గతంలో కంటే ప్రస్తుతం కొంత మేరకు కశ్మీర్లో సాధారణ పరిస్థితులు నెలకొడంతో పర్యాటకుల రాకపోకలు పెరిగాయి. దీంతో సిటీ టూరిస్టులు గోవాతో పాటు కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు బారులు తీరుతున్నారు. మరోవైపు విదేశీ టూర్లలో బ్యాంకాక్, మలేసియా, మాల్దీవులు, సింగపూర్, దుబాయ్ తదితర దేశాలకు డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. వారం రోజులుగా సుమారు 20 శాతానికి పైగా విదేశీ ప్రయాణాలు పెరిగినట్లు పలు ట్రావెల్ ఏజెన్సీలు వెల్లడించాయి. అడ్వాన్స్ బుకింగ్ సైతం బాగా పెరిగినట్లు పలు టూరిస్టు సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా సుమారు లక్ష మంది ప్రయాణికులు అదనంగా బయలుదేరి వెళ్లనున్నట్లు అంచనా.

**బ్యాంకాక్ వైపు బారులు..**

నగరం నుంచి సింగపూర్, మలేషియా. మాల్దీవులు, బ్యాంకాక్, దుబాయ్‌కు డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. ఈ ఐదింటిలోనూ బ్యాంకాక్‌కు వెళ్లేవాళ్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. దీంతో ఛార్జీలు బాగా పెరిగాయి. సాధారణంగా హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లి వచ్చేందుకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఉండే చార్జీలు ఇప్పుడు ఏకంగా రూ.60 వేలవరకు పెరిగినట్లు ట్రావెల్స్ ఏజెన్సీలు చెబుతున్నాయి. వారం,పది రోజుల నుంచే బ్యాంకాక్‌కు బుకింగ్‌లు బాగా పెరిగినట్లు బంజారాహిల్‌కు చెందిన ఒక సంస్థ ప్రతినిధి తెలిపారు. కౌలాలంపూర్ పెట్రోనాట్స్ దగ్గర ఏటా నూతన సంవత్సర వేడుకలు అద్భుతంగా జరుగుతాయి. రంగరంగుల బాణాసంచా కాల్చుతారు. దీంతో ఆకాశమంతా హరివిల్లులు విరబూస్తాయి. ఆ వేడుకలను చూసేందుకు ఇంటిల్లిపాది వెళ్తున్నారని ఎల్బీనగర్‌కు చెందిన సత్యవతి తెలిపారు. ఒక్కొక్కరికి రూ.70 వేల వరకు ఫ్లైట్ చార్జీలు అయినట్లు చెప్పారు. గతంలో మలేసియాకు వెళ్లి వచ్చేందుకు రూ.39 వేల వరకు మాత్రమే చార్జీలు ఉండేవని విస్మయం వ్యక్తం చేశారు. అలాగే నగరం నుంచి దుబాయ్‌కు కూడా పెద్ద సంఖ్యలోనే వెళ్తున్నారు. దుబాయ్‌కు వెళ్లి రావడానికి ఫ్లైట్ ఛార్జీలు రూ.75వేలకు పెరిగాయి. కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లేవాళ్లు మలేసియాతోపాటు సింగపూర్‌కు కూడా ఎంపిక చేసుకుంటున్నారు. ఈ రెండు దేశాల తర్వాత మాల్దీవులకు వెళ్తున్న వారి సంఖ్య కూడా బాగానే ఉంది. ప్రత్యేకంగా నూతన సంవత్సర వేడుకల కోసమే చాలామంది మాల్దీవులకు పయ నమవుతున్నారు. దుబాయ్‌లో షాపింగ్‌కు ఇది అనుకూలమైన సమయం కావడంతో ఎక్కువ మంది దుబాయ్‌కు వెళ్తున్నట్లు సమాచారం.

**సోలో జర్నీయే సో బెటర్...**

మరోవైపు హైదరాబాద్ నుంచి వివిధ దేశాలకు వెళ్లే ఒంటరి పర్యాటకుల సంఖ్య కూడా ఈ ఏడాది బాగా పెరిగింది. సుమారు 28 శాతం ఇలా ఒంటరిగా విదేశీ టూర్లకు వెళ్తున్నట్లు అంచనా. తమకు నచ్చిన పర్యాటక స్థలాల్లో ఏకాంతంగా గడపాలనే కోరిక, ఎలాంటి బాదరాబందీ లేకుండా ఎక్కడి నుంచి ఎక్కడికైనా తేలిగ్గా ప్రయాణించేందుకు అవకాశం ఉండడంతో చాలా మంది సోలో జర్నీయే సో బెటర్ అనుకుంటున్నారు. సోలోగా వెళ్తున్న వారిలోనూ ఎక్కువ మంది బ్యాంకాక్, సింగపూర్, దుబాయతో పాటు శ్రీలంకకు వెళ్తున్నారు. విదేశాలతో పాటు దేశంలోని బెంగళూర్, గోవా, జైపూర్, కొచ్చిన్, గౌహతి, విశాఖ నగరాలకు సైతం సోలో టూరిస్టుల తాకిడి ఎక్కువగా ఉండడం గమనార్హం. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం హైదరాబాద్ నుంచి జాతీయ, అంతర్జాతీయ ప్రయాణాలు 20 శాతం అదనంగా పెరిగాయి. ఇందుకు దేశంలోని వివిధ నగరాల్లో ఉడాన్ పథకం కింద ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి రావడం, విదేశీ విమాన చార్జీలు కొంతమేర తగ్గుముఖం పట్టడం పర్యాటక ప్రియులకు చక్కటి అవకాశంగా మారింది.

**శివారులో హుషారుగా...**

ఒకవైపు న్యూ ఇయర్ వేడుకలను విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో జరుపుకునేందుకు కొందరు నగరవాసులు ఉత్సాహం చూపిస్తుండగా మరికొందరు నగర శివారు ప్రాంతాల్లోని ఫాంహౌస్‌లు, రిసార్టులు, వ్యక్తిగత గృహాలను అద్దెకు తీసుకుని న్యూ ఇయర్ వేడుకలకు రెడీ అవుతున్నారు. పబ్బు, క్లబ్బుల్లో సెలబ్రేషన్స్ పై పోలీసుల పరిమితుల నేపథ్యంలో వ్యక్తిగత ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గేటెడ్ కమ్యూనిటీలోని రెండు మూడు ఫ్యామిలీలు కలిసి కొత్త సంవత్సర వేడుకలకు ప్లాన్ చేస్తున్నారు. శివరాంపల్లి, శామీర్‌పేట, భువనగిరి, కొల్లూరు వంటి ఔటర్ రింగ్ రోడ్డుకు చేరువలో ఉన్న శివారు ప్రాంతాల్లోని విల్లాలు, వ్యక్తిగత గృహాలను యజమానులు న్యూ ఇయర్ వేడుకల కోసం అద్దెకు ఇస్తున్నారు. దీంతో చాలా మంది ఫాంహౌస్‌ల్లో పార్టీలు చేసుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# నిమ్స్ వద్ద ఓపీ సేవల నిలిపివేత..రోగుల ఇబ్బందులు



**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త**

పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో ఓపీ సేవలను నిలిపివేయడంతో రోగులు ఇబ్బందులుపడ్డారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపంగా శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ నేపథ్యంలో నిమ్స్‌లో ఓపీ సేవలు నిలిపివేశారు. ప్రభుత్వం సెలవు ప్రకటించిన విషయం తెలియకుండా వైద్య పరీక్షల నిమితనతం నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి, ఇతర జిల్లాల నుంచి రోగులు నిమ్స్ ఆస్పత్రికి చేరుకున్నారు. అయితే, వైద్యులు ఓపీ సేవలను నిలిపివేయడంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. వైద్య సేవలను మినహాయించి మిగతా వాటికి సెలవు ప్రకటించాలని రోగులు డిమాండ్ చేశారు. తాము చాలా దూరం నుంచి నగరానికి వచ్చామని, మళ్లీ వెనక్కి ఎలా వెళ్లాలంటూ రోగులు తమ గోడును వెల్లబోసుకున్నారు. చివరకు రోగుల ఆందోళన నేపథ్యంలో మధ్యాహ్నం 2 గంటలకు ఓపి సేవలను పునరుద్దరించారు. ఆస్పత్రిలో అత్యవసర సేవలు అందిస్తున్నట్లు ఆస్పత్రి అధికారులు తెలిపారు.

# సందడిగా రాష్ట్ర సెయిలింగ్ పోటీలు





**హైదరాబాద్, డిసెంబర్ 27,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్ ఎనిమిదో ఎడిషన్ పోటీలు హైదరాబాద్ హుస్సేన్ సాగర్ జలాలపై సందడిగా సాగుతున్నాయి. శుక్రవారం రెండో రోజు పోటీల్లో టాప్ సీడెడ్ సెయిలర్లు సత్తా చాటారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సబ్ జూనియర్ సెయిలర్లు ఆప్టిమిస్ట్ క్లాస్ ఆఫ్ బోట్లలో, జూనియర్ సెయిలర్లు ఐఎల్‌సీఏ4 లేజర్ క్లాస్ బోట్లలో పోటీ పడ్డారు. హైదరాబాద్ జిల్లాకు చెందిన గోవర్ధన్ పల్లార సబ్ జూనియర్ ఓవరాల్ ఆప్టిమిస్ట్ విభాగంలో స్థిరమైన ప్రదర్శనతో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతూ స్వర్ణ పతకానికి చేరువ అవుతున్నాడు. ఇదే విభాగంలో హైదరాబాద్‌కు చెందిన దీక్షిత కొమరవెల్లి రెండు అద్భుతమైన విజయాలు సాధించింది. ఆతర్వాత ఫామ్‌ను కోల్పోయి రెండు రేసుల్లో నిరాశ పరిచినప్పటికీ మొత్తంగా రెండో స్థానంలో కొనసాగుతోంది. బాలికల జూనియర్ ఫ్లీట్‌లో విభాగంలోనూ దీక్షిత రెండు రేసుల్లో గెలిచినా రెండో రోజు చివరకు మూడో స్థానానికి పడిపోయింది. ఆమె సోదరి లాహిరి కొమరవెల్లి సబ్ జూనియర్ ఓవరాల్ ఆప్టిమిస్ట్ విభాగంలో మూడో స్థానంలో ఉంది.

జూనియర్ లేజర్ ఫ్లీట్‌లో నల్గొండకు చెందిన శ్రవణ్ కత్రావత్ కూడా ఒక రేసు మినహా అన్నింటినీ గెలిచి అగ్రస్థానంలో నిలిచాడు. టాప్ సీడ్ మాన్య రెండు విజయాలతో బాలికల జూనియర్ లేజర్ ఫ్లీట్‌పై తన పట్టును నిలుపుకుంది. నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలకు చెందిన భాను రెండో స్థానంలో, పార్సీ పాఠశాలకు చెందిన జ్ఞానేశ్వరిమూడో స్థానంలో నిలిచారు.

# నవ్యపథం జనరంజకం భూతకాలం నాటకం

**- ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**



భూతకాలం నాటకంలో ఒక దృశ్యం

**రవీంద్రభారతి, డిసెంబరు 27 ప్రభాతవార్త :**

మనిషిని సృష్టించిన భగవంతుడికి ఆ మనిషికి ఏది ఎంత ఇవ్వాలో తెలుసునని, ఎన్ని పూజలు చేసినా మనం అడిగినదల్లా ఇవ్వడు.. ఇస్తే జరిగే అనర్థం తెలుసు.. సృష్టిలో మనం చేయవలసిందల్లా మనవాటా మనం తీసుకోవాలి.. అలా కాదని అత్యాశకిపోతే అధికంగా రాకపోగా ఉన్నది కూడా ఊడుతుందని తెలిపిన ఈ సందేశాత్మక నాటకమే భూతకాలం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి వివరించారు. అందుకే జీవితాన్ని జీవించాల నుకుంటే భూతకాలాన్ని పీడకలలా భావించి విస్మరించాలి, వర్తమానంలో శ్రమించాలి, భవిష్యత్తు నిర్ణయం ఆహారం, ప్రేమ, సంతోషం, సంతానం, ఇలా సృష్టిలో మనకి రావాల్సిన వాటా మనకన్నా ముందే ప్రసాదిస్తున్న ఆ భగవంతుడే అన్నది నవ్యపథం, జనరంజకంగా సాగిన ఈ సందేశాత్మక నాటకం సారాంశమ న్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని, హైదరాబాద్ ఆధ్వర్యం లో శుక్రవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గోవాడ క్రియేషన్స్ సమర్పణలో రచన ఎం.దివాకరబాబు, దర్శకత్వం డా. వెంకట్ గోవాడ, ప్రధాన పాత్రలు కామనుడుగా మంజునాథ, భూతంగా నికిలేష్, అతివగా అనూష, బాబా యిగా స్వరాజ్‌కుమార్, ఆడిటంగ్‌గా వెంకట్ గోవాడ, వాస్తవ్‌గా సతీష్‌లు నటించిన భూతకాలం నాటకం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేసింది.

## ఉప్పల్‌లో గంజాయి విక్రయిస్తున్న నిందితుడి అరెస్ట్

**ఉప్పల్, డిసెంబరు 27 ప్రభాతవార్త :**

గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ సిఐ బి.ఓంకార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్, మల్లాపూర్‌లో గత కొద్ది రోజులుగా గంజాయి విక్రయాలు చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు శుక్రవారం నిఘా పన్ని నాచారం పెద్ద చెరువు వద్ద ఒక వ్యక్తిని పట్టుకున్నారు. మల్లాపూర్‌కు చెందిన చవస్ సతీష్ (25) ఎపి నుంచి గంజాయి తెచ్చి విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 1350 కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫ్లెక్సీబోర్డు విద్యుత్ తీగలకు తగిలి బాలుడు దుర్మణం

**ఉప్పల్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** ఫ్లెక్సీ బోర్డు కిందకు దింపుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఒక బాలుడు దుర్మణం చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎపిలోని కర్నూల్ జిల్లా బెలగల్ మండలం, గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన షేక్ నబీ రసూల్ కుమారుడు షేక్ శంషుద్దీన్ (13) బోడుప్పల్ వెంకటేశ్వరకాలనీలో ఉండే తన పెద్దనాన్న షేక్ మహబూబ్‌బాషా ఇంటికి వచ్చారు. అయితే మహబూబ్ బాషా కుమారుడు అన్వర్‌బాషా(25) తో కలిసి ఉప్పల్ ఎసియన్ ఎదురుగా ఉన్న నెక్ట్స్ జెన్ మెడిసిన్ కోడింగ్ ఇన్సిట్యూట్ బోర్డును శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో శంషుద్దీన్, అన్వర్‌బాషా, సత్యనా రాయణలు కలిసి టెర్రస్ నుంచి కిందకు దింపుతుండగా ప్రమాదశాత్తు విద్యుత్ వైర్లు తగిలి షాక్ గురైయ్యారు. దీంతో శంషుద్దీన్‌కు తీవ్ర గాయాలుకాగా, అతనిని వెంటనే టిఎక్స్ అసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అన్వర్‌బాషాకు స్వల్పంగా గాయాలు అయినట్లు తెలిపారు. మృతుడి తండ్రి షేక్ నబీ రసూల్ ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పద్మారావు ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప పడి పూజ

**-హాజరైన ప్రముఖులు, వేలాది మంది అయ్యప్ప స్వాములు**



అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు, చిత్రంలో పద్మారావు గౌడ్ తదితరులు

**సికింద్రాబాద్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి మోండా మార్కెట్ లోని టకార బస్తీ నివాసం వద్ద అయ్యప్ప పడి పూజ ఘనంగా జరిగింది. సికింద్రాబాద్‌తో పాటు నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూర్తి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ప్రత్యేక అలంకారంతో రూపుదిద్దుకున్న మహా పడి వద్ద భజనలు, వివిధ వేషధారులు ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. భారత జాగృతి వ్యవస్థాపకురాలు, ఎంఎల్‌సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, శాసనసభ్యులు కే.పీ.వివేకానంద్, ముఠాగోపాల్, నేతలు ఎర్రోళ్ళశ్రీనివాస్, తలసాని సాయి కిరణయాదవ్, జైసింహ, కార్పొరేటర్లు లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసురి సునీత తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీ.ఆర్.ఎస్. యువనేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అయ్యప్ప పూజా కార్యక్రమంలో యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్, త్రినేత్ర గౌడ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, అభిమా నులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుక్‌ఫెయిర్‌లో పోటా పోటీగా పుస్తకావిష్కరణలు



పుస్తకావిష్కరణ చేస్తున్న పీవోడబ్ల్యూ సంధ్య, పాశం యాదగిరి తదితరులు

**ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న బుక్‌ఫెయిర్‌లో శుక్రవారం సాయంత్రం పోటా పోటీగా పుస్తకావిష్కరణలు జరిగాయి. తోపుడుబండి సాదిక్ వేదికపై సిద్ధార్థ రచించిన మల్లెల తీర్థం మహాఖననం కవిత్వ పుస్తకాన్ని పీవోడబ్ల్యూ సంధ్య, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధార్థ సృష్టించే కవిత్వం అంతా ప్రజల కోసమేనని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఏలె లక్ష్మణ్, బి.ఎస్.రాములు, కే.ఆదిత్య, అంబటి సురేంద్రరాజు, కవి యాకు బ్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ సంధ్య విప్లవ్ పుస్తకం అరుణిమ అనే చారిత్రాత్మక నవలను బి.ఎస్.రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ కాశీం, ఎన్.వేణుగోపాల్, కోయి వెంకటేశ్వరరావు, భంగ్యానాయక్, బండారు విజయ పాల్గొన్నారు. అదే విధంగా పి.వి.రావు రచించిన వార్తలు సమాప్తం లోపలి కథ మొదలు వ్యాస సంకలనంను తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్ ఆవిష్కరించారు. జర్నలిస్ట్ ప్రసేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బుక్‌ఫెయిర్ అధ్యక్షులు కవి యాకుబ్, పాశం యాదగిరి, మిమిక్రీ ఆర్టిస్ట్ రమేస్, సంగరేణి మాజీ డైరెక్టర్ డి.ఎల్.ఆర్.ప్రసాద్, కొండపల్ల పవన్, చంద్రమోహన్, తంగిరాల చక్రవర్తి పాల్గొన్నారు. అనంతరం కోయి కోటేశ్వరరావు రచించిన నాగస్వరం కవితల పుస్తకాన్ని శిఖామణి, కవి యాకూబ్, సంగిశెట్టి శ్రీనివాస్, ఎం.వినోదిని, పసునూరి రవీందర్, డాక్టర్ జే.నీరజ, డాక్టర్ నక్కా విజయరామరాజులు ఆవిష్కరించారు.

**అలరించిన బాలోత్సవ కార్యక్రమాలు:** శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట నుండి బోయి విజయ భారతి వేదికపై నిర్వహించిన బాలోత్సవ కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించారు. కే.శాంతారావు నిర్వహణలో బాలల హక్కులు సెమినార్ నిర్వహించారు. ఇంటర్నేషనల్ లయన్స్ లియో వేణుగోపాల్ నిర్వహణలో చిన్నారులతో ప్రత్యేక నృత్యా లు, పాటలు ప్రదర్శించగా, కమ్యూనిటీ బెస్ట్ కేర్ ప్రోగ్రాంలోని లెర్నింగ్ సెంటర్ పిల్లలు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తూ నాటిక ప్రదర్శించారు. ఈ బాలోత్సవ కార్యక్రమంలో డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, చొక్కపు వెంకటరమణ, భూపతి వెంకటేశ్వర్లు, సమీర్, సుజావతి పాల్గొన్నారు.

# గ్రేటర్‌లో ముమ్మరంగా 'ఇందిరమ్మ' ఇళ్ల సర్వే..

-ప్రజాపాలనలో 10.74లక్షల దరఖాస్తులు

-ఇప్పటివరకు 94వేలకుపైగా సర్వే పూర్తి

-అప్లై చేసిన వారి వివరాలు యాప్‌లో నమోదు



**హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త:** పేదల సొంతింటి కల నిజం చేసేందుకు ప్రభుత్వం ఇవ్వనున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే నగర వ్యాప్తంగా ప్రారంభమైంది.. ప్రజాపాలన లో ఇండ్లకోసం అప్లై చేసుకున్న దరఖాస్తుదారుల ఇండ్లకు వెళ్తున్న అధికారులు వారి వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్నారు. మొత్తం వెయ్యి మంది అధికారులు 20 రోజుల పాటు సర్వే చేసి లబ్ధిదారుల లిస్ట్ ప్రభుత్వానికి ఇవ్వనున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న 24 నియోజకవర్గాలకు ఒక్కో నియోజకవర్గానికి 3500చొప్పున మొత్తం 84 వేల ఇండ్లను ప్రభుత్వం కేటాయించనుంది. దీంతో వారందరి దగ్గరికి వెళ్లి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నారు. లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారి ఆధార్ వివరాలు, అడ్రెస్ తో పాటు ఇతర వివరాలు తీసుకొని యాప్ లో అప్లోడ్ చేస్తున్నారు.. అలాగే లబ్ధిదారులు ప్రస్తుతం ఉంటున్న ఇంటి ఫోటోలు సైతం అప్లోడ్ చేస్తున్నారు. మొదటి దశలో సొంత జాగా ఉన్నవారికి 5 లక్షలు ఇస్తున్నారని కావున వారి జాగా వివరాలు తీసుకొని యాప్ లో నమోదు చేస్తున్నామన్నారు. ?ప్రభుత్వం గతంలో ప్రజా పాలన లో వచ్చిన దరఖాస్తులు మాత్రమే సర్వే చేయాలని నిర్దేశించిన నేపథ్యంలో జి హెచ్ ఎం సి పరిధిలో 10 లక్షల 70 వేల446 మంది ఇందిరమ్మ ఇళ్ళ కోసం విన్నవించారు.

ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరబాద్ లో సర్వే చేసేందుకు వార్డు వారీగా టీమ్ లను ఏర్పాటు చేసారు ఇప్పటి వరకు 883 లాగింగ్ కేటాయించగా ఇప్పటి వరకు 94 వేలపైగా సర్వే పూర్తి చేయడం జరిగింది. వార్డు వారీగా సర్వే కోసం డిప్యూటీ కమిషనర్ల నేతృత్వంలో జోనల్ కమిషనర్ల పర్యవేక్షణలో సమర్థవంతంగా సర్వే జరుగుతున్నది.

**ఇష్టం వచ్చినట్లు నిర్మించుకోవచ్చు :**

కచ్చితంగా ఇంటిని ఇలానే నిర్మించుకోవాలి అనేది ఏమీ లేదు. అయితే పేదలు ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షల డబ్బుతోనే ఇల్లు నిర్మించుకునేందుకు నమూనా ఉపయోగపడుతుంది. 400 చదరపు అడుగుల కంటే అధికంగా స్థలం ఉన్నవారు సర్కార్ ఇచ్చే డబ్బుతో పాటు అదనంగా ఖర్చు చేసి, తమకు నచ్చినట్లు ఇళ్లు నిర్మించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఇంటి నిర్మాణంలో రెండు గదులు, వంటగది, బాత్రూం మాత్రం కచ్చితంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు.

యాప్‌లో నమోదు చేయాల్సిన వివరాలు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం ఇళ్లు నిర్మించుకోవడానికి భూమి ఉందా? లేదా? స్థలం లబ్ధిదారుడి పేరు మీద ఉందా? కుటుంబ సభ్యుల పేరు మీద ఉందా? ఇంట్లో వివాహిత జంటల సంఖ్య ప్రస్తుత గ్రామం/ పట్టణంలో ఎన్నేళ్లుగా నివసిస్తున్నారు అనేవి నమోదు చేస్తున్నారు. ఒక వైపు సర్వే మరోవైపు యాప్ ఇబ్బందులు : ఒకవైపు సర్వే చేస్తుండగా మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. వివరాలు నిక్షిప్తం చేసే సమయంలో సర్వేయర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా పాలన దరఖాస్తులో రాసిన చిరునామాకు వెళ్తే కొందరు అందుబాటులో ఉండడం లేదు. సమయానికి వారు దొరకడం లేదు. అప్లికేషన్‌లో రాసిన సెల్‌ఫోన్ నంబర్ పని చేయడం లేదు. ముఖ్యంగా శివారు గ్రామాల్లో యాప్ తెరుచుకోవడం లేదు. దీంతో సర్వే చేసే వారికి వివరాలు పొందుపరచడం ఇబ్బందిగా మారింది. ఇదిలా ఉండగా అధికారులు ఈ నెల 31లోపు సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. సాంకేతిక ఇబ్బందుల కారణంగా గడువులోగా సర్వే పూర్తి చేయడం సందేహంగానే ఉంది.

## మన్మోహన్ సింగ్ మృతి పట్ల పద్మారావు గౌడ్ సంతాపం

**సికింద్రాబాద్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక సంస్కరణల విలక్షణ నేతగా, నిబద్ధతతో వ్యవహరించిన మహోన్నత వ్యక్తిగా మన్మోహన్ సింగ్ భారత చరిత్రలో నిలుస్తారని పద్మారావు గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమ సందర్భంగా ప్రజల ఆకాంక్షలను గుర్తించి తన మద్దతును తెలిపిన మన్మోహన్ సింగ్ మరణం బాధాకరమని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధిస్తున్నట్లు పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ జితేందర్‌నాథ్



సిసి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్

**అల్వాల్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** ప్రజా అవసరాలకు మేరకు అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో 68లక్షలు వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను అధికార యంత్రాంగంతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. రోడ్డు ఆక్రమణలు తొలగింపు, అదనపు మంచి నీటి పైపులైన్లు ఏర్పాటు, బోర్‌వెల్స్ తదితర సమస్యలకు సంబంధించి ఉన్నతాధికారులుతో కార్పొరేటర్ చర్చించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహాయ సహకారంతో స్థానికంగా దశాబ్ధాలు కాలంగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ మహేష్, ఎఇ రవళి కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిజాగృతి సేన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, కృష్ణయాదవ్, అనంతయ్య, వెంకటేష్, ర్యాగరమేష్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త:**
బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన బిసి జాగృతి సేన -2025 నూతన సంవత్సరక్యాలెండరు ను బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య శుక్రవారం బిసి భవన్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో బిసి చైతన్యసదస్సులు నిర్వహించి, బీసీలను రాజకీయంగా అణచివేస్తు బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రకుల రాజకీయ పార్టీల రాజకీయ కుట్రను, ప్రజలకు తెలియజేసిరాజకీయ చైతన్యం నింపాలని సూచించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అన్ని జనరల్ స్థానాలలో బీసీలు బరిలో నిలిచేలా అభ్యర్థులను తయారుచేసి చట్టసభలలో బిసిలు అధిక సంఖ్యలో అడుగుపెట్టేలా నిరంతరం పనిచేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు అనంతయ్య, వెంకటేష్ యాదవ్, గొడుగు నరసింహులు, బాలయ్య, రాగ్యరమేష్, ఆశీష్‌గౌడ్, టింకు, తదితరులు పాల్గొన్నారు

## ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదు

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

**ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు వ్యాఖ్యానించటం సరికాదని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. శుక్రవారం టీడీపీ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతోందని, దేవాలయ కమిటీ నిర్లక్ష్యం వహిస్తోందని మంత్రులు మాట్లాడటం బాద్యతారాహితమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇటీవల ఒక మంత్రి ఎన్టీఆర్ ఘాట్‌లో సచివాలయం కట్టాలని, ఎన్టీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలనే కుట్రలు పన్నటం దురదృష్టకరమని అన్నారు. రాజకీయ లబ్ధికోసం ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే విధంగా తిరుమల తిరుపతి విషయంలో, ఎన్టీఆర్ ఘాట్ విషయంలో మాట్లాడుతూ విభేదాలు రెచ్చకొట్టాలని ప్రయత్నిస్తే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాద్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఉందని, నిజంగా ఏదైనా సమస్య వస్తే ముఖ్యమంత్రులు ఇరువురూ మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, మంత్రులు ఈ విధంగా మాట్లాడటం మంచిదికాదని హితవు పలికారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

## జలమండలి ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నరేందర్‌రెడ్డికి మొక్కను అందజేస్తున్న రాజిరెడ్డి

**సైఫాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జల మండలి ఉద్యోగుల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం కోసం కృషి చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రాన్ని అందించి, రాజిరెడ్డి మీడియాతో మాట్లాడారు. సంవత్సరాలు తరబడి జలమండలిలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మి కుల క్రమబద్దీకరణ, వేతనాలు పెంపు, ఉద్యోగులకు పదోన్నతులు తదితర విషయాలను నరేందర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ జల మండలి ఉద్యోగ, కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. అనంతరం రాజిరెడ్డి ప్రతినిధి బృందం నరేందర్‌రెడ్డిని సత్కరించి, మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నేతలు బొం తు రామ్మోహన్,

## అంసపూర్తి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి : సతీష్



అసంపూర్తిగా ఉన్న డబుల్ ఇండ్లను పరిశీలిస్తున్న ఆకుల సతీష్ తదితరులు

**దుండిగల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్య వైఖరి అవలంభించిందని భాజపా నాయకులు ఆకుల సతీష్ ఆరోపించారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి భౌరంపేట, గాగిల్లాపూర్, దుండిగల్ ఫేజ్-2లోని అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ భౌరంపేటలో రూ,120కోట్ల వ్యయంతో 1640, గాగిల్లాపూర్‌లో ఫేజ్-1,2లలో రూ,90 కోట్లతో 1200, దుండిగల్ సెకండ్ ఫేజ్-2లో రూ,64కోట్లతో 864 ఇండ్ల నిర్మాణ పనులు 2019లో ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి అవాస్‌యోజన్ పథకం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం వాటాతో నిర్మాణాలు చేపట్టరన్నారు. నిధులు విడుదలైన నిర్మాణాలను 50శాతం మాత్రమే జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిర్లక్ష్యం, నాటి ప్రభుత్వం అసమర్థతతో పనులు నత్తనడకనా కొనసాగాయిని పేర్కొన్నారు. పొట్ట చేతపట్టుకొని నగరానికి వలస వచ్చిన పేదలు గత కొన్నేళ్ల సొంత ఇల్లు లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. పేదల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకున్న నాటి కెసిఆర్ ప్రభుత్వం, పేదవాడి కలను అవకాశంగా తీసుకొని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో రెండవసారి అధికారంలోకి వచ్చిందన్నారు. పేదలను ఆత్మగౌరవంతో బతికేలా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, త్వరలో పంపిణీ చేస్తామని మాయమాటలు చెబుతూ మరోసారి ఎన్నికల వరకు నెట్టుకొచ్చారు. లక్ష ఇండ్లు అని చెప్పి ఎన్నికలకు ముందు అక్కడక్కడ కొన్ని ఇండ్లను పంపిణీ చేశారు. అయితే ఒక్క కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే 10వేలకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించగా 50శాతం నిర్మాణాలు పూర్తి చేసుకోగా అసంపూర్తిగా ఉన్న వాటిని పట్టించుకున్న పాపాన పోలేదు. పూర్తి చేసుకున్న నిర్మాణాలను సైతం పూర్తిస్థాయిలో పంపిణీ చేయడంలోనూ విఫలమైయ్యారు. బిఆర్ఎస్ నిర్లక్ష్యానికి పరాకాష్టగా పేర్కోనవచ్చు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వమైన అసంపూర్తిగా ఉన్న ఇండ్ల పనులను వెంటనే పూర్తిచేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీసరి క్రిష్ణారెడ్డి, చందు, ఈశ్వర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, పాండు, రాజు, రోజా తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం

**సైఫాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు సింగ్ అనేక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి బాటలో నడిపించారని ఆయన గుర్తు చేశారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని చెప్పారు. అలాగే సింగ్ మృతికి ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలిఉల్లాఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర సంతాపం వ్యక్తం చేశారు. సింగ్ గొప్ప రాజనీతిజ్ఞుడని, దూరదృష్టిగల నాయకుడని, ఆయన మరణం దేశానికి తీరనిలోటన్నారు.

## గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

**ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ, దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో, దేశాన్ని ఆర్థిక శక్తిగా మార్చటంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్‌సింగ్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొనియాడారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతిపట్ల ఆయన విచారం వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతాపసందేశం ఇస్తూ నాటి ప్రధాని పీవీ నరసింహారావు గారి కేబినేట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్‌సింగ్ ఆర్థిక సంస్కరణలు అమలుచేయటంలో, జీడీపీ వృద్ధి చెందటంలో కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. దశాబ్ద కాలంపాటు దేశ ప్రధానిగా సేవలు అందించి, తనదంటూ ప్రత్యేక ముద్రవేసిన మన్మోహన్‌సింగ్ ఎంతో నిజాయితీపరుడుగా పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. మన్మోహన్‌సింగ్ ఆత్మకు శాంతిచేకూరాలని మనస్పూర్తిగా ప్రార్ధిస్తున్నామని తెలిపారు. మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించిన న్యాయవాదులు: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలంగాణ న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నిరాడంబరతకు మారు పేరుగా, తనను హేళన చేసిన వారిని కూడా ఇబ్బంది పెట్టకుండా మౌనంగా, చిరునవ్వుతో తన పని తాను చేసుకుపోయే గొప్ప మేధావి మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. దేశాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన గొప్ప ఆర్థికవేత్త, దేశం గర్వించదగ్గ మంచి రాజకీయ నాయకుడు మన్మోహన్‌సింగ్ అన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో మండల పూజ



బోరబండ సైట్ 2లో మండల పూజ ముగింపు సందర్భంగా ఊరేగింపులో పాల్గొన్న ఆలయ అధ్యక్షులు జి.లక్ష్మణ్ గౌడ్.

**యూసుఫ్‌గూడ, డిసెంబరు 27, ప్రభాతవార్త :**
బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 2లోని శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం 16వ వార్షికోత్సవ మండల పూజ మహోత్సవ కార్యక్రమాలు ముగింపు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామిని పురవీధుల్లో ఊరేగింపుగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వనజా లక్ష్మణ్‌గౌడ్, ఆలయ అధ్యక్షులు జి.లక్ష్మణ్‌గౌడ్, బాలకృష్ణ, కాశీరావు, విజయ్‌కుమార్, తివారి, సత్యనారాయణ, నాగరాజు, సోమేష్, గోవింద్, సురేష్, బబ్బులు గౌడ్, నవీన్, మధు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రత మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదం



సభలో ప్రసంగిస్తున్న బ్రో జాన్, బ్నిం, శివప్రసాద్, చంద్రశేఖర్, చక్రవర్తి తదితర అతిథులు

**నాంపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త :** క్రీడలు పిల్లల్లో ఏకాగ్రత పెరగడానికి, మానసిక ప్రశాంతతకు, ఆరోగ్యానికి, మనోధైర్యానికి ఇతోధికంగా దోహదపడతాయని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ డైరెక్టర్ రేవ్ బ్రో జాన్ అన్నారు. సర్వత్ర ఫౌండేషన్, తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్‌ల సౌజన్యంతో చక్రవ్యూహ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఓపెన్ చెస్ టోర్నమెంటు ఆసక్తికరంగా జరిగింది. ప్రముఖ రచయిత, కార్టూనిస్టు బ్నిం (బి.ఎన్.మూర్తి) సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్రో జాన్ గౌరవ అతిథులు తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు శివప్రసాద్, సర్వత్ర వ్యవస్థాపకుడు చంద్రశేఖర్, చెక్రావ్యూహ చెస్ అకాడమీ దుర్గానాథ్ చక్రవర్తి, చంద్రమౌళి, ప్రదీప్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి చెస్ టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంటులో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దివ్యాంగులతో సహా 246మంది క్రీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంటులో విజేతలుగా మహిళా విభాగం నుండి ముగ్గురు; బాలికల విభాగంలో 5గురు; బాలుర విభాగంలో 5గురు; సీనియర్ సిటిజన్స్ 5గురు; దివ్యాంగుల్లో ముగ్గురు విజేతలుగా నిలిచారు. విజేతలను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేసి ఎంతగానో అభినందించారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



వెంగళరావునగర్ జిటియస్ కాలనీ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో రథోత్సవంలో పాల్గొన్న కార్పోరేటర్ దేదిప్య విజయ్ కుమార్.

**యూసుఫ్‌గూడ, డిసెంబరు 27, ప్రభాతవార్త :**
దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని వెంగళరావునగర్ కార్పోరేటర్ దేదివ్య విజయ్ కుమార్ అన్నారు. డివిజన్ పరిధిలోని జిటియస్ కాలనీ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయాన్ని విద్యుద్దీపాలంకరణతో దేదివ్యమానంగా అలంకరించి రథంలో స్వామివారిని పురవీధులల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో డివిజన్ కార్పోరేటర్ దేదిప్య విజయ్ కుమార్ దేవదాయ ధర్మధాయ శాఖ కార్య నిర్వాహణ అధికారి డాక్టర్ గుమ్మడి దల సుధాకర్‌లు పాల్గొన్నారు.

## దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయింది

### - పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్,డిసెంబరు 27 ప్రభాతవార్త :**
భారత దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందని చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్,పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు.చాంద్రాయణగుట్ట నియోజకవర్గం జంగమ్మెట్ డివిజన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో భారత మాజీ ప్రధాని,ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్.మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి బోయ నగేష్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్,రుక్మిణి నాయక్,ప్రమోద్‌రెడ్డి,రాజు యాదవ్,ద్వారక గౌడ్,అనిల్ కుమార్,రాజు,మహేష్,పవన్,సందీప్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.మాజీ ప్రధాని,దివంగత డాక్టర్.మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్రదిగ్భ్రాంత్రిని వ్యక్తం చేశారు.

## అనుకరణ కళలో దిగ్గజం నేరెళ్ళ వేణుమాధవ్



ప్రసంగిస్తున్న రాష్ట్ర బెవరెజెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ దేవీ ప్రసాద్

**చిక్కడపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త:** అనుకరణ కళను శాస్త్ర బద్ధం చేసి జాతీయ స్థాయి లో గుర్తింపు తెచ్చిన నేరెళ్ల వేణుమాధవ్ అనుకరణ దిగ్గజం అని రాష్ట్ర బెవరెజెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ దేవీ ప్రసాద్ కొనియడారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై గానసభ నిర్వహణ లో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా విఖ్యాత మిమిక్రీ కళాకారుడు డాక్టర్ నేరేళ్ళ వేణు మాధవ్ యాదిలో సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవీ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డ పై పుట్టిన ఎందరో ప్రతిభావంతులలో నేరెళ్ల వేణుమాధవ్ ప్రముఖులు అన్నారు ఐక్యరాజ్యసమితి లో మిమిక్రీ కళను ప్రదర్శించి దేశ ఖ్యాతిని నిలిపిన వేణు మాధవ్ నాటి ప్రముఖులు నెహ్రూ, రాధా కృష్ణన్,ఇందిరా గాంధీ వంటి వారి సమక్షం లో తన ప్రతిభను ప్రదర్శించి అభినందన అందుకున్నారు అని గుర్తు చేశారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ డాక్టర్ కెవి.రమణాచారి తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా వున్న సమయం లో వేణుమాధవ్‌ను గజారోహణతో పౌర సన్మానం చేశారని చెప్పారు. అయన తైల వర్ణ చిత్రం గాన సభలో ఎందరో మహానుభావులు చిత్రాలలో భాగంగా ఏర్పాటు చేశామని చెప్పారు. మిమిక్రీ కళాకారుడు, సినీ దర్శక నిర్మాత మల్లం రమేష్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయం లో మిమిక్రీ కళను శాస్త్ర బద్ధం చేసి కోర్సు ను ఏర్పాటు చేయటం లో కీలక పాత్ర వేణు మాధవ్ పోషించారని చెప్పారు. మిమిక్రి కళా కారులు జితేంద్ర, భవిరి శివ, సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడుతూ వేణు మాధవ్ ఎందరికో శిక్షణ ఇచ్చి కళాకారులుగా తయారు చేశారని ఆయన వల్ల ఉపాధి అవకాశాలు ఆ కళాకారులకి లభించిందని వివరించారు.

## దేశ అభ్యున్నతికి మన్మోహన్‌సింగ్ సేవలు అనిర్వచనీయం

- ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్



నార్సింగి మున్సిపాలిటీలో దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

**నార్సింగి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**
భారతదేశ అభ్యున్నతికి దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ చేసిన సేవలు అనిర్వచనీయమైనవని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం నార్సింగి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పీవినర్సిహ్మారావ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థికమంత్రిగా పని చేసిన మన్మోహన్‌సింగ్ తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశాన్ని అభివృద్ధి మార్గంలోకి నడిపించాయన్నారు. పదేళ్లపాటు దేశ ప్రధానిగా పని చేసి, అన్ని రంగాలలో అగ్రస్థానానికి పరుగులు పెట్టించారన్నారు. మృధుభాషి అయినా దేశం కోసం తీసుకునే నిర్ణయాల సమయంలో కఠినంగా వ్యవమరించే వారన్నారు. గాంధీయేతర ప్రధానిగా పదేళ్లపాటు పని చేసి రికార్డు సృష్టించారని వివరించారు. ఆయన ఆశయ స్థానకు నేటి యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముంగి జైపాల్‌రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కె.వేణుగౌడ్, నార్సింగి మున్సిపల్ చైర్పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ విజయ్‌బాబు, కౌన్సిలర్ కె.ఉషారాణి, సీనియర్ నాయకులు లంకల పాపిరెడ్డి, పీసరి ఈశ్వరయ్య, దప్పు నవీన్, జి.హరికృష్ణ, వినోద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**బండ్లగూడలో :** బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో మాజీ మేయర్ బి.మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ పి.కృష్ణారెడ్డిలు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సురేష్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, రాంప్రసాద్, శ్రీనివాస్, విష్ణు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి

### - ఎమ్మెల్యే శ్రీగణేష్



కనకదుర్గ ఆలయంలో పూజలు చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,డిసెంబరు 27 ప్రభాతవార్త:**
తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుబిక్షంగా జీవించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఇంద్ర కీలాద్రి కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీం ప్రసాదాలు అందజేశారు.

## మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే తలసాని

**కంటోన్మెంట్,డిసెంబరు 27 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చాలా బాధకరమని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మాజీ ప్రధాని మృతి చెందిన సందర్భంగా మారేడ్‌పల్లిలోని తన నివాసంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ గొప్ప ఆర్థిక వేత్త, సంస్కరణ వాదిని కోల్పోయామన్నారు. మన్మోహన్ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలియజేశారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, డిసెంబర్ 27, ప్రభాతవార్త**
మైటాస్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాజీవ్ గాంధీ నగర్, బీవీఆర్ఐటీ కళాశాల, పూజిత లే అవుట్, మైటాస్ అపార్ట్‌మెంట్, విల్లాస్‌లలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.





**IN THE COURT OF HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT: MALKAJGIRI**
**O.S. No. 1157 of 2024**
Between:
**1. Mr. Satyanarayana Bandi and others ...Plaintiffs**
AND
**1). The Tahsildar,**
Keesara Mandal Revenue,
Medchal-Malkajgiri Dist,
Telangana State
**2). All concerned ...Defendants**
**NOTICE**
The above named petitioners have filed the above suit for declaration to declare that petitioners/plaintiff is the legal heirs of deceased **late Aruna Kumari Bandi.** The original suit stands posted on **30-12-2024 at 10.30 am.** If anybody have got any objection for grant of the above relief in favour of the said petitioners they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the rules.
*(By the Order of the Presiding Officer)*
**Sd/- M/s. B. SWATHY**
**Advocate**
**Office at:** H.No.30-212/4/1, Dwarakamai Colony, Old Safilguda, Medchal-Malkajgiri-56

**PUBLIC NOTICE**
The General Public hereby informed that my Clients (1) **Mr. BHOMARAM** S/o Sri Pitharam, age 29 years, R/o Gowliguda Chaman, Hyderabad, and (2) **Mr. DHUPENDRA KUMAR** S/o Sri Pitharam, age 26 years, R/o 4-3-39/340, Integrity Market, Gujarati Galli, Koti, Hyderabad, T.S., have entered into an Agreement of Sale and agreed to purchase the part and parcel of **House bearing Municipal No.4-1-173, (PTIN No. 1080404373)** admeasuring **71.5 Sq.yards** with plinth of 500 Sq.feet, situated at Hanuman Tekdi, Hyderabad, T.S., from its Owner SRI ASHALA RAJENDER S/o Late Ashala Dubbaiah, age 66 years, R/o H.No. 4-1-173, Hanuman Tekdi, Hyderabad, T.S., and also paid substantial amount to him as an advance sale consideration.
If anybody is having any kind of right, title or interest in respect to the above said property then he/she/they may submit the objections in writing to the undersigned within **7 (Seven) Days** from the date of publication of this notice, failling which my clients will proceed with the sale transaction and no objection/s whatsoever will be entertained thereafter.
**Sd/- SUJIT JAISWAL**
**Advocate**
**C/o THAKUR ASSOCIATES**
F.No.G1, 3-4-340/1, SARASWATI RESIDENCY, BARKATPURA, KACHIGUDA, HYDERABAD, T.S.
**Mobile No.7649999999**
DATE: 27-12-2024.

**IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT HYDERABAD**
**OS No 5791 of 2024**
BETWEEN :
**J. SANJAY KUMAR & OTHERS ...Plaintiffs**
AND
**1. TAHSILDAR, KHAIRTABAD MANDAL**
**2. ALL CONCERNED ...Defendants**
Whereas the above named Plaintiffs have instituted a suit for declaration of Legal Heirs. Case stand posted on **28-01-2025 at 10.30 A.M.** If anybody got any objection for grant of the above relief in favour of the said plaintiffs they may file their objection before the said Hon'ble Court on the said date and time. Otherwise the matter will be heard and decided as per the Rules.
//BY ORDER OF THE HON'BLE COURT//
**Sd/- N. MEENAKSHI,**
**G. SANJAY KUMAR**
**Advocates**
**Counsel for Plaintiffs**
H.No.E-101, Maduranagar, Yousufguda, Hyderabad-38
**Mob : 9652710594**

**IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD**
**I.A. No. of 2024**
**In**
**O.S. No. 797 of 2021**
Between
**FINVESCO Capital India Pvt. Ltd., ...Petitioner/Plaintiff**
And
**Mr. Tripuraneni Vijaya Narasimhendra & another**
**...Respondents/Defendants**
**1) Mr. Tripuraneni Vijaya Narasimhendra,** S/o. Murali Krishna, Aged 34 years
(C) H.No.8-1-299/10, Veterinary Colony Shaikpet, Hyderabad-500 008
(D) H.No.30-204, Rama Colony. Near Old Court, Solur. Vijayanagaram-535591 (AP)
**2) Mrs. Tripuraneni Krishnamma** W/o. Murali Krishna, Aged major
(C) H.No. 8-1-299/10, Veterinary Colony Shaikpet. Hyderabad-500 008.
(D) H.No.30-204, Rama Colony. Near Old Court, Solur. Vijayanagaram-535591 (AP)
Please take notice that the above named plaintiff have filed the above mentioned suit for recovery of money along with interest. The case is stands posted on **30.01.2025** for your appearance as such you are hereby called upon to be present in person or through your counsel before the Honourable Court in Court at **10.30 AM.** If you fail to attend before the Court on said date, the matter will be heard and decide exparte.
// By Order of the Court //
**Sd/- S. VIDYA SAGAR**
**Advocate**
# 5-1-444, Jambagh, Hyderabad-500095. **Phone: 9441009900**

